ముందస్తు బతుకమ్మ వేడుకలు

రాయికల్ : బతుకమ్మ వేడుకల్లో చిన్నారులు

కోరుట్ల : బతుకమ్మలతో విద్యార్థినులు

జగిత్యాల రూరల్, అక్టోబర్ 12: జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్‌లోని తపోవన్ హై స్కూల్లో ముందస్తు బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉదయాన్నే రంగురంగుల పూలను సేకరించి బతకమ్మను పేర్చారు. అనంతరం బతుకమ్మ ఆడిపాడి మోత శివారులోని చెరువులో నిమజ్జనం చేశారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ అనుమల్ల శ్యామ్, ప్రిన్సిపాల్ శ్వేత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు. తిప్పన్నపేట ప్రాథమికోన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సరంజామా, ఐత అనిత, సునీల్ రావు, శేఖర్, పుష్పలత, శ్రీజ, తల్లిదండ్రులు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

రాయికల్, అక్టోబర్ 12: అల్లీపూర్ గడికోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు తీరొక్క పువ్వులతో బతుకమ్మలను పేర్చి పాఠశాలలో బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, ఎస్ఎంసీ చైర్మన్ రాజేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోరుట్ల, అక్టోబర్ 12: పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు తీరొక్క పూలతో బొడ్డెమ్మను పేర్చి ఆడిపాడారు. కార్యక్రమంలో ఆయా కళాశాలల కరస్పాండెంట్‌లు, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మల్లాపూర్, అక్టోబర్ 12: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కుస్తాపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ, నృత్యాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ అలీమోద్దీన్, ప్రధానోపాధ్యాయుడు నునావత్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేడిపల్లి, అక్టోబర్ 12: మేడిపల్లి, భీమారం మండలాల్లోని ప్రాథమిక, జడ్పీ హైస్కూళ్లలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. బతుకమ్మలను ఒక్కచోట ఉంచి పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. అనంతరం చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, ఎస్ఎంసీ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 12: మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

కథలాపూర్, అక్టోబర్ 12: మండలంలోని గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలతో పాటు మోడల్‌స్కూల్‌లో గురువారం ముందస్తు బతుకమ్మ నిర్వహించారు. పాఠశాలల్లో ఆటపాటలతో నృత్యాలు చేసి సాయంత్రం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు, కారస్పాండెంట్లు, విద్యార్థినులు, పాల్గొన్నారు.

డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పరామర్శ

పరామర్శిస్తున్న కోరుట్ల బీఆఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్

మెట్‌పల్లి, అక్టోబర్ 12: ఇటీవల మాతృ వియోగం కలిగిన మెట్‌పల్లి పట్టణానికి చెందిన టీ న్యూస్ రిపోర్టర్ ఎనగందుల గోపిగౌడ్, ఆయన కుటుంబసభ్యులను గురువారం కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరామర్శించారు. వారిని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట మున్సిపల్ వైస్‌చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, బీఆర్ఎస్ నాయకుడు ఎనగందుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.

మల్లాపూర్, అక్టోబర్ 12: కొత్తదాంరాజ్‌పల్లి గ్రామ వార్డు సభ్యుడు కాసర్ల రాజారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా వీరి కుటుంబ సభ్యులను గురువారం కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇక్కడ నాయకులు కాటిపల్లి ఆదిరెడ్డి, బద్దం కమలాకర్‌రెడ్డి, బద్దం నర్సారెడ్డి, ఏలేటి మహేశ్‌రెడ్డి, దేవ మల్లయ్య, గంగాధర్, రఫీక్, లింగారెడ్డి, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేతగా కోరుట్ల జట్టు

కోరుట్ల, అక్టోబర్ 12: పట్టణానికి చెందిన ఎం స్టార్ జట్టు టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలిచింది. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో నిర్వహించిన కోరుట్ల నియోజకర్గ స్థాయి సంజయన్న క్రికెట్ టోర్నమెంట్‌లో 90 జట్లు పాలుపంచుకోగా కోరుట్ల ఎం స్టార్ జట్టు ఫైనల్‌లో మెట్‌పల్లి ఎంసీఏ జట్టుతో తలపడి విజేతగా నిలిచి కప్పును కైవసం చేసుకుంది. విజేత జట్టుకు కప్‌ను కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అందజేశారు. విజేత జట్టు కెప్టెన్ అబ్దుల్ మొయీస్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ అందుకున్న సోహెల్‌ను క్రీడాకారులు అభినందించారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

కోరుట్ల, అక్టోబర్ 12: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఇక్కడ మెట్‌పల్లి ఐసీడీసీ సూపర్‌వైజర్ తిరుమలా దేవి, సూపర్‌వైజర్లు కాసుల హేమలత, ప్రేమలత, షైనీ, ప్రధానోపాధ్యాయుడు భూపతి, అంగన్‌వాడీ టీచర్లు చింత అరుణ, ప్రేమలత, పుష్పలత, శీలం హిమగిరి, అన్నం లక్ష్మి, పద్మ, రేంజర్ల రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే యాదవులకు గుర్తింపు

తెలంగాణచౌక్, అక్టోబర్ 12: భారత్ రాష్ట్రీయ సమితి పాలనలోనే యాదవులకు గుర్తింపు లభిస్తున్నదని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు నాగారపు సత్యనారాయణ యాదవ్ పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్ భవనంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి గురువారం ఆయన మాట్లాడారు. యాదవ సంఘానికి రూ. 10 లక్షలు కేటాయించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, రాష్ట్ర బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్‌కు యాదవ సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేకే శేఖర్‌యాదవ్, ఉపాధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా నాగారపు సత్యనారాయణను రాష్ట్ర కమిటీ నియమించిదన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు శ్రీహరి, రమేశ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో కంటి పరీక్షలు

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 12 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల(సైన్స్)ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో లోవాసన్ ఐ కేర్ వారు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ఎండీ సావర్కర్ విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ మధుమోహన్‌రావు మాట్లాడుతూ, కంటి సమస్యలున్న విద్యార్థులను గుర్తించి హాస్పిటల్‌కు పంపించామన్నారు. కార్యక్రమంలో వాసన్ ఐ కేర్ సిబ్బంది అజయ్, కంటి పరీక్షల నిపుణుడు ఆకాష్, కళాశాల అధ్యాపకులు కేదారేశ్వర్, శ్రీనివాస్, స్వర్ణకుమారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నేవూరి ప్రేమ్‌సాగర్, డాక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

'విగ్రహావిష్కరణకు రండి'

చల్మెడకు ఆహ్వానపత్రం అందిస్తున్న రాజారాంతండా గిరిజనులు

కథలాపూర్, అక్టోబర్ 12: రాజారాంతండా గ్రామంలో ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకు నిర్వహించే శ్రీసంతు సేవాలాల్ మహరాజ్ నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలకు హాజరుకావాలని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు గురువారం ఆహ్వానపత్రం అందించారు. చల్మెడను మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డితో కలిసి ఆహ్వానించారు. అనంతరం చెన్నమనేని వికాస్‌రావు, తులఉమ, ఆది శ్రీనివాస్‌కు ఆహ్వానపత్రికలు అందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో రాజారాంతండా సర్పంచ్ లొడ్యా సరిత, రవీందర్‌నాయక్, జడ్పీటీసీ నాగం భూమయ్య, గుండారపు గంగాధర్, నాగేశ్వర్‌రావు, ఎంజీ రెడ్డి, తిరుపతినాయక్, రాజేశ్‌నాయక్, గిరిజనులు, గ్రామప్రతినిధులు తదితరులున్నారు.

చల్మెడను కలిసిన బీఆర్ఎస్ నేతలు

కథలాపూర్, అక్టోబర్ 12: వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావును గురువారం కథలాపూర్ మండల బీఆర్ఎస్ నాయకులు వేములవాడలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ఆధ్వర్యంలో కలిశారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు వారు తెలిపారు. అనంతరం చల్మెడను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, గుండారపు గంగాధర్, వర్ధినేని నాగేశ్వర్‌రావు, మహిళా ప్రతినిధులు సబ్బని గంగు, తోట గోదావరి, సూరకంటి విజయ, దేవన్న, తిరుజానీ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ రాజగోపురానికి తలుపుల విరాళం

చొప్పదండి, అక్టోబర్12: మండలకేంద్రంలోని శివభక్త మార్కండేయ దేవాలయం రాజగోపురానికి కొత్తపల్లి కి చెందిన సిరిపురం కనకవ్వ –రామయ్య జ్ఞాపకార్థం వారి కూమారులు సిరిపురం రాజేందర్– రమాదేవి, కుటుంబ సభ్యులు రూ. 4 లక్షల విలువైన తలుపులను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఇప్పనపల్లి సాంబయ్య మాట్లాడుతూ సిరిపురం కుటుంబసభ్యులకు స్వామివారి ఆశీస్సులు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో పురపాలక సంఘం ఉపాధ్యక్షురాలు ఇప్పనపల్లి విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ ఎలిగేటి తిరుపతి, భక్తమార్కండేయ దేవాలయం తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత్‌రెడ్డిని పరామర్శిస్తున్న లోక బాపురెడ్డి

మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి పరామర్శ

కథలాపూర్, అక్టోబర్ 12: తెలంగాణ రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తల్లి మంజులమ్మ గురువారం మృతిచెందగా ప్రశాంత్‌రెడ్డిని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, కథలాపూర్ ఎంపీపీ జవ్వాజి రేవతి, జడ్పీటీసీ నాగం భూమయ్యతో కలిసి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మంజులమ్మ మృతిపై ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకుడు నాగేశ్వర్‌రావు తదితరులున్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 12: ఇబ్రహీంపట్నం కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను విద్యార్థినులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలోని ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు స్వాగతం పలుకుతూ ఉల్లాసంగా, ఉత్సాహంగా నృత్యాలు చేశారు. కాగా పలువురు అధ్యాపకులు విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో రిటైర్డ్ కరీంనగర్ జిల్లా ఇంటర్ విద్యాధికారి రాంచంద్రం, ప్రధానోపాధ్యాయుడు రాజన్న, మెట్‌పల్లి, మల్లాపూర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు కలిక్, వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు